విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 12 ఫిబ్రవరి, 2025. 4 పేజీలు

పారిశుద్ధ్యంపై అధికారుల ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నెల్లూరు నగరం పరిశుభ్రంగా ఉండాలని పారిశుభ్యం పై, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేపడుతున్న చర్యలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. పరిశుభ్రత పై చేపడుతున్న చర్యలలో భాగంగా స్థానిక 47, 48 డివిజన్‌లలో వీధులు, పలు కూడళ్ళు పరిశుభ్రంగా ఉండేలా మంగళవారం, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వి.అశోక్ ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకున్నారు. స్థానిక కామాటివీధి, కుక్కలకుంట, కోటమిట్ట తదితర ప్రాంతాలలో చెత్తకుండీలోనే కాకుండా, కుండీ పక్కన రోడ్లపైన చెత్తను పలువురు ప్రజలు వేసే వాళ్ళు. ఆ రోడ్ల పైన చెత్త వేసే పాయింట్లను గుర్తించి, ఆ చెత్తను పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయించారు. అనంతరం ఆ రోడ్లను కార్మికుల చేత పరిశుభ్రంగా ఉండేలా చేయించారు. వారం రోజుల క్రితం 48వ డివిజన్ ఆనం వెంకటరెడ్డి నగర్ ప్రాంతం, ఈబీఎస్ కళ్యాణ మండపం సమీప ప్రాంతం కూడళ్ళలో, రోడ్లపై చెత్త వేస్తున్నారని గుర్తించి, ఆ కూడళ్లను శుభ్రపరచి పారిశుద్ధ్య మహిళా కార్మికులచే ముగ్గులు వేయించి పరిశుభ్రంగా ఉంచి, ప్రజల మన్ననలు పొందడం గమనార్హం. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ సచివాలయ సెక్రటరీ పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల సమస్యలను

లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లా క్రీడాకారులకు సంబంధించి కల్పించాల్సిన వసతులపై లోక్‌సభలో మాట్లాడారు. మంగళవారం లోక్‌సభలో జీవో అవర్ సందర్భంగా పలు అంశాలను సభ ముందుకు తెచ్చారు. నెల్లూరు జిల్లాలోని మొగళ్లపాలెం వల్ల నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్‌ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.క్రీడలు దేశ సమగ్ర అభివృద్ధి, వ్యక్తి వికాసంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. దేశం గత కొన్నేళ్లుగా క్రీడల్లో స్థిరమైన పురోగతి సాధిస్తోందని, ఇటీవలి ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లోసాధించిన విజయాలే ఇందుకు నిదర్శనమన్నారు. 2036 ఒలింపిక్స్ కోసం కేంద్ర బిడ్డింగ్ వేస్తున్నందుకు సంతోషిస్తూ..దానికి అనుగుణంగా యువ ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో క్రీడలను ప్రోత్సహించడంలో ఖేలో ఇండియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని, కేంద్ర బడ్జెట్‌లో రూ.9000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఖేలో ఇండియా పథకం కింద నెల్లూరు జిల్లా మొగళ్లపాలెం వద్ద మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడం జరిగిందని, ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్ లేకపోవడం వల్ల యువఅథ్లెట్లు ప్రాక్టీస్ చేడానికి, ప్రతిభను,సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఇబ్బందులుపడాల్సివస్తోందన్నారు.ఈ నేపథ్యంలో మొగళ్లపాలెం మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్ (8 లేన్) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు తగిన ప్రతిపాదనలు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు సమర్పించామన్నారు. వీలైనంత త్వరగా ట్రాక్ మంజూరు చేయాలని సంబంధిత మంత్రికి సభాపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

సైబర్ మోసాల బారిన పడకుండా ఇంటర్నెట్ ను వినియోగించాలి

-విక్రమసింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : యువత ఇంటర్నెట్ లావాదేవీలను అత్యంత అప్రమత్తంగా, సురక్షితంగా వినియోగించుకోవాలని విక్రమ సింహపురియూనివర్సిటీ ఉపకుల పతిఆచార్యయస్. విజయ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం విక్రమ సింహపురి విశ్వవిద్యా లయంలో వి ఎస్ యు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, ఎన్ ఐసి సంయుక్త ఆధ్వర్యంలో సేఫర్ ఇంటర్నెట్ డే-2025 (సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం)పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య విజయభాస్కర్‌రావు మాట్లాడుతూ రోజురోజుకి పెరుగుతున్న ఇంటర్నెట్ ఆన్‌లైన్ వినియోగంతో ప్రయోజనాలతో పాటు సైబర్ నేరాలు కూడా ఎక్కువవుతున్నాయన్నారు. నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఇంటర్నెట్ అనేది మన జీవనగమనంలో ఒకభాగంగా మారి పోయిందన్నారు. ఇంటర్నెట్ వినియోగం వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఎక్కువగా వున్నాయని, ముఖ్యంగా ఆన్‌లైన్ నగదులావాదేవీల పట్ల అప్రమత్తంగాఉండాలన్నారు. ప్రపంచంలోని అత్యంత ఎక్కువగా యూపిఐ నగదు లావాదేవీలు మన దేశంలోనే జరుగుతున్నాయన్న వీసీ, ఓటీపీ, డెబిట్,క్రెడిట్ కార్డులసివివి నెంబర్లు, మన వ్యక్తిగత పాస్‌వర్డ్‌లు,యూజర్ ఐడిలుఅత్యంత భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఆన్‌లైన్ లావాదేవీలను పలుసార్లు ధ్రువీకరించుకున్న తరువాతనే చేయాలన్నారు. యువత అందరూ కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా వచ్చే డబ్బులకు ఆశపడి సైబర్ మోసాల బారినపడుతున్నారని, వీటిపట్ల

2లో

వాగులో పడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

విశాలాంధ్ర -అనంతసాగరం : ఆర్ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న ఉప్పలపాటి ఆకాష్ (21) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది అనంతసాగరం మండలం శంకర నగరం గ్రామంలో కొమ్ములేరు వాగులో కాలుజారి ప్రమాదవశాత్తు ఈ ఘటన జరిగిందని మృతిని తల్లి తెలిపారు. మృతుడు ఆకాష్ సొంత గ్రామం శంకర్ నగరం. కొమ్మలేరు వాగులో తన తల్లి బురదలో కోరుకుకొనిపోవడంతో తల్లిని రక్షించారు. కొమ్మలేరు వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయాడు. తల్లి శోభ కొడుకు కాలు జారి పడిపోయిన విషయాన్ని గ్రామస్తులకు తెలపడంతో యువకులు వాగులో దూకి గాలించి, అతనిని పైకి తీసుకురాగా ఆకాష్ అప్పటికే మృతి చెందారు. తన కొడుకు తన కళ్ళ ఎదుట చనిపోవడంతో ఆ తల్లి కన్నీటి రోదనతో అల్లాడిపోయింది . చుట్టుపక్కనున్న గ్రామ ప్రజలు ఆకాష్ మృతిపై కన్నీటి పర్యంతమాయ్యారు . శంకర నగరం మాజీ సర్పంచ్ శాఖమూరి వెంకటేశ్వర్లు నాయుడు, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు మృతుడు ఆకాష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

స్టాక్ మార్కెట్....అధిక వడ్డీ...

ఆశ చూపి రూ.100 కోట్లు కొట్టేశాడు

పోలీసుల పాత్ర పై గుప్పుమంటున్న వైనం - మూడు పాత కేసులు ఉన్నట్లుగా గుర్తించిన పోలీసులు

విశాలాంధ్ర -కావలి: ఇటీవల కాలంలో స్టాక్‌మార్కెట్లలో పెట్టుబడులు భారీగా పెరిగాయి. చాలామంది లాభపడ్డారు. దీనిని చూసి కొందరు ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి అడుపెట్టాలని అనుకుంటున్నారు. మరి కొందరు అయితే డబ్బులు ఎక్కువగా వస్తున్నాయి అనే ఆశతో అప్పులు చేసి మరీ పెట్టాలని అనుకుంటున్నారు. సరిగ్గా ట్రెండింగ్‌లో ఉన్న పదాలనే పెట్టుబడిగా, తనకున్న రక్కు టమారి విద్యలకు స్థానికంగా పరపతి ఉన్న కొందరు జత కావడంతో కావలి ని అడ్డగా చేసుకొని గుంటూరు కు చెందిన ఒక ప్రబుద్ధుడు రూ.100 కోట్లు లూటీ చేశాడు.

ఎంత లూటీ అంటే...

కావలి పట్టణంలో రూ.100 కోట్లు లూటీ వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల పేరుతో డబ్బులు వసూలు చేసి బురిడీ బ్రోకింగ్ కంపెనీ దుకాణం ఎత్తేసింది. సుమారు రూ.100 లూటీ జరిగినట్లు భావిస్తున్న ఈ వ్యవహారాన్ని పోలీసులు అత్యంత రహస్యంగా విచారిస్తున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన సయ్యద్ సుబాని మూడేళ్ల కిత్రం కావలి పట్టణానికి వచ్చి అనంతార్ధ అసోసియేట్స్ అనే పేరుతో స్టాక్ బ్రోకింగ్ దుకాణం ఏర్పాటు చేశాడు. కావలి పట్టణంతో పాటు చుట్ట పక్కల గ్రామాలకు చెందిన సంపన్నులు, ఉద్యోగులు, మధ్య తరగతి, కూలీ పనలు చేసుకుని బతికేవారు తదితర క్యాటగిరీలకు చెందిన వ్యక్తులు అధిక అదాయం ఆశ చూపడంతో అతనికి సమర్పించుకున్నారు. కావలి ప్రాంతంలో ప్రజల ఆశల బలహీనతలను గుర్తించిన సదరు స్టాక్ బ్రోకింగ్ దుకాణం నిర్వహకుడు కొందరు కమిషన్ ఏజెంట్లను కూడా నియమించుకుని వారి ద్వారా లూటీ పర్వానికి దూకుడు పెంచాడు. స్టాక్ బ్రోకింగ్ లో పెట్టుబడులు అంటూ నమ్మబలికి అమాయకుల నుంచి దర్జాగా డబ్బులు లూటీ చేయసాగాడు. పోలీసులు గత వారం రోజులుగా అతన్ని రహస్యంగా విచారిస్తుండటంతో అసలు లూటీ ఎంత జరిగింది, ఎంత మంది నగదు చెల్లించారు, లూటీ చేసిన నగదును ఏం చేశాడు, కమిషన్ ఏజెంట్లు ఎవరు తదితర అంశాలు వెలుగులోకి

2లో

ఆశచూపి 100కోట్లు నొక్కేశారు.

(మొదటి పేజీ తరువాయి) అంతుచిక్కడం లేదు.అయితే బురిడీ స్టాక్ బ్రోకింగ్ దుకాణం నిర్వహకుడు మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.బురిడీ స్టాక్ బ్రోకింగ్ దుకాణం నిర్వహకుడు అధిక వడ్డీలు, స్టాక్ మార్కెట్ రిటర్న్స్ ఆశచూపి డబ్బులు వసూలు చేశాడు. వడ్డీ, స్టాక్ మార్కెట్ లో వచ్చిన లాభాలు పక్కన పెడితే, అసలు కూడా ఇవ్వలేనంటూ చేతులెత్తేశాడు.

ఎలా వసూలు చేశాడంటే...

టాటా, బిర్లా, రిలయన్స్ వంటి వ్యాపార సంస్థల్లో పెట్టుబడి పెట్టి లాభాలు ఆర్జించే షేర్ మార్కెట్ లో తాను నిష్ణాతుడినని స్థానికులను నమ్మించాడు. అలాగే షేర్ మార్కెట్ లో ఎలా పెట్టుబడి పెట్టాలి, లాభాలు ఎలా వస్తాయో తాను ట్రైనింగ్ ఇస్తానని చెప్పసాగాడు. షేర్ మార్కెట్ పై అవగాహన లేకపోయినా, షేర్ మార్కెట్ కార్యకలాపాలపై సమయం కేటాయించే తీరిక లేకపోయినా డబ్బు సంపాదించే మార్గం తాను చూపిస్తానంటూ స్థానికులను నమ్మించాడు. అలా స్థానికుల నుంచి షేర్ మార్కెట్లో పెట్టుబడి పేరుతో జనాల నుంచి డబ్బులు వసూలు చేయసాగాడు. అప్పుగా డబ్బులు తీసుకున్నట్లుగా ప్రామసరీ నోట్లు రాసి ఇస్తుంటాడని చెబుతున్నారు. ప్రతి రూ. లక్ష రూపాయాలకు నెలకు రూ.6000, రూ.7,000,రూ.8,000 ఇలా మూడు క్యాటగిరీలుగా ఆదాయం పేరుతో ఇస్తుంటాడని అంటున్నారు. మీ డబ్బు ను షేర్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టానని, మీ డబ్బుకు షూరిటీ కోసం నేను ప్రామసరీ నోట్లు రాసి ఇస్తున్నానని, ప్రతి నెలా షేర్ మార్కెట్ ద్వారా వచ్చిన ఆదాయాల్లో కొంత నేను తీసుకొని, కొంత మీకు ఇస్తానని నమ్మకం కలిగించాడు. దీంతో కావలి పట్టణంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన వారు కూడా ఈ 'షేర్ మార్కెట్ పెట్టుబడి' అనే వ్యవహారంపై నమ్మకాలు పెంచుకొని తమ వద్ద ఉన్న నగదును, అప్పులు చేసి అతనికి ఇవ్వసాగారు. కోట్ల రూపాయలు అతనికి ఇచ్చారు. ఇలా కోట్లల్లో తీసుకున్న నగదు కు సంబంధించి, నెలకు ఆదాయం పేరుతో వారికి లక్షల్లో నగదు చెల్లిస్తున్నాడు. కూలీలు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ వృత్తులు చేసుకొనేవారు, చిరు పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారు ఇలా వివిధ వర్గాల చెందిన వ్యక్తులు షేర్ మార్కెట్ వాలా కు రూ. లక్షలు అప్పగించారు.

అనుమానాలపై దబాయింపుతో

అతని కార్యకలాపాలపై ఆరా తీసిన వ్యక్తులను దబాయింపు, కొందరు పోలీసులతో హెచ్చరికలు కూడా చేయించాడు. ఇతను వ్యవహారంలో అనేక సంక్లిష్టమైన ప్రశ్నలు తలెత్తుతూ అనుమానాలు చాలా మందిలో అప్పట్లోనే అనుమనలు వచ్చాయి. షేర్ మార్కెట్లో పెట్టుబడి పెడితే ప్రాసరీ నోట్లు ఎందుకు రాసి ఇస్తున్నట్లు, షేర్ మార్కెట్ అనేది ప్రతి రోజూ ధరలు పెరగడం%-%తగ్గడం అనేది జరుగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో ప్రతి నెల ఆదాయం కచ్చితంగా ఇంత వచ్చిందని చెప్పలేని విధంగా ఉంటుంది. అలాగే చాలా సార్లు షేర్ ధరలు పతనమైపోయి నష్టాలు కూడా వస్తుంటాయి. అలాంటప్పుడు ఇతను ప్రతి నెల క్రమం తప్పకుండా ఒక రూ.లక్ష కు రూ.6,000, రూ. 7,000, రూ. 8,000 ఎలా ఆదాయంగా ఇస్తున్నాడనిదే సమాధానం లేని అనుమా నాలుగానే ఉండేవి. గతంలో కావలి కేంద్రంగా హిమ్ అనే పేరుతో నగదు లూటీ జరగడం, హిమ్ ను నడిపిన వ్యక్తులకు సమర్పించుకుంటే అప్పనంగా భారీగా నగదు తిరిగి చెల్లిస్తారనే ఆశ కల్పించి అనేక మంది కుంగిపోయిన ఘటన కావలిలో జరిగి

సంక్లిష్టంగా పోలీసులు విచారణ

ఇది ఇలా ఉండగా ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన వ్యక్తులుగా కొందరు పోలీసులు చలామణి అయినట్లుగా పోలీసు అధికారులు గుర్తించినట్లుగా చెబుతున్నారు. దీంతో ఈ లూటీ వ్యవహారంలో ఇంకా లోతుగా విచారణ చేస్తే ఎవరెవరు జాతకాలు బయటకు వస్తాయోనని పోలీసు అధికారులు ఆసక్తిగా దర్యాప్తు చేస్తున్నారు. 'కోట్లు లూటీ వాలా' ను పలువురు పోలీసు అధికారులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. గుంటూరు డీఐజీ, జిల్లా ఎస్పీ ల కు ఈ దర్యాప్తు లో పురోగతి సమాచారాన్ని తెలియజేస్తున్నారు. లూటీలో కీలకంగా ఉన్న ముగ్గురు పోలీసులు పాత్ర ఒక రకంగా ఉంటే, మరి కొందరు పోలీసులు అధిక వడ్డీ, షేర్ లో లాభాలు అనే మాటకలు ఆశ పడి లక్షలాది రూపాయలు ఇచ్చారు. అలాగే మహిళా పోలీసులు, హోం గార్డులు కూడా పెట్టుబడి అనే పేరుతో లక్షలాది రూపాయలు ఇచ్చారు. అలాగే పోలీసు అధికారులు కూడా అతనికి అధిక రాబడికి ఆశ పడి పెట్టుబడి గా లక్షలాది రూపాయలు ఇచ్చినట్లుగా గుర్తించారు. కాగా పోలీసులు దర్యాప్తులో లూటీ చేసిన నగదులో సేమారు రూ.10 కోట్లు విలువ చేసే ఆస్తులు మాత్రమే బురిడీ షేర్ మార్కెట్ దుకాణ దారుడు వద్ద ఉన్నట్లుగా గుర్తించారు. అలాగే కాకినాడ, రంగారెడ్డి జిల్లాలోని మక్తల్, కర్నాటక లో గతంలో చేసిన మోసాలకు సంబంధించి పోలీస్ కేసులు నమోదు అయినట్లుగా పోలీసులు గుర్తించారు. మిగిలిన నగదు అంతా కూడా మూడేళ్లుగా అతని అన్ని రకాలుగా అండగా ఉన్న వ్యక్తులు, ఇతర వ్యవహారాలకు కోసం హారతి కర్పూరం అయినట్లుగా భావిస్తున్నారు. బాధితులు కూడా పోలీసులకు రహస్యంగా తమ గోడు చెబుతున్నారు. పోలీసులు కూడా బాధితులకు న్యాయం చేసేందుకే సీరియస్‌గా విచారణ చేస్తున్నట్లుగా చెబుతున్నారు. అయితే వారం రోజులు నుంచి అతన్ని రహస్యంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు, దీనిని ఎలా ముగించాలో స్పష్టత రాలేకపోతున్నారు. వసూలా చేసిన కోట్ల రూపాయలు అతని వద్ద లేదని తేల్చి చెబితే, ఏమైపోయినట్లుగా, ఎవరి వద్ద కు చేరినట్లు ప్రశ్నలు తలెత్తుతాయని విచారణ చేస్తున్న పోలీసులు తటపటాయిస్తున్నారు. అతనికి ఏజెంట్లుగా పని చేసి, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన కొందరు పోలీసులు, అతని వద్ద నుంచి ఏ మేరకు గడించించి లెక్కలు చెప్పకుండా దాచేస్తే మాత్రం దర్యాప్తు చేస్తున్న పోలీసులకు సమస్యలు ముసురుకునే సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని అంటున్నారు.

రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య

వ్యవసాయ శాఖ ఏడి చల్ల నాగరాజు

విశాలాంధ్ర- కావలి రూరల్: రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని కావలి వ్యవసాయ శాఖ ఏడి చల్ల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అన్నారు.రైతు

గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:

రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. భూ ఆధారిత పథకాలైన .పీఎం కిసాన్ చెల్లింపులు .అన్నదాత సుఖీభవ.పంటల భీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,.సూక్ష్మసేద్యం పై రాయితీ,.పంట రుణాలు,పెట్టుబడి సాయం.. తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది.సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందు కోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు.ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుందన్నారు. నమోదు విధానం: రైతులు వారి.ఆధార్ నెంబర్ .ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, .భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

సైబర్ మోసాల బారిన......

(మొదటి పేజీ తరువాయి) అవగాహనతో జాగ్రత్తగా వుండాలన్నారు. అన్ని లావాదేవీలను సురక్షితమైన పద్ధతుల్లోనే చేయాలని, వీటిపై అందరికి అవగాహన కల్పించాలని సూచించారు.తొలుత ఎన్ఐసి సమాచార అధికారి వి.సురేష్ బాబు సైబర్ మోసాల పట్ల విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఫేక్ వెబ్‌సైట్లు, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ యాప్‌లు, ఆన్‌లైన్ మోసాల బారినపడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సైబర్ మోసాలను ఎలా గుర్తించాలి, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగ పద్ధతులు మొదలైన అంశాలపై క్లుప్తంగా విద్యార్థులకువివరించారు.జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ పి.శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, సైబర్ క్రైం ఎస్ఐ పి.శ్రీనివాసరెడ్డి ఆన్‌లైన్ మోసాలను విద్యార్థులకు విపులంగా వివరించే ప్రయత్నం చేశారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు నుంచి మాట్లాడుతున్నట్లు ఫోన్ చేసి ఓటీపీలు,బ్యాంకు అకౌంటర్, సీవీవీ నెంబర్లు తెలివిగా అడుగుతారని, వీరిపట్ల జాగ్రత్తగా వుండాలని, వీటిని ఎవరికి చెప్పవద్దన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే 1930 నెంబరుకు లేదా బ్యాంకును సంప్రదించాలని సూచించారు. ఫోన్‌చేసి లాటరీ వచ్చిందని, బహుమతి గెలుచుకున్నారని కొంతమొత్తం ట్యాక్సులు కడితే మీకు డబ్బులు ఇస్తామని జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. యువత అందరూ సులభంగావచ్చే డబ్బుకు ఆశపడితే ఊహించని పరిణామాలతో నష్టపోయి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులుపడాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. సునీత, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొ.అందె ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎం.హుస్సేనయ్య, ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి కె.సదారావు, జిల్లా నెహ్రూయువకేంద్రం అధికారి ఎ.మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.

గండిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని గండిపాలెం గుడినరవలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ రైతులు పొలాల్లో తీసుకో వాల్సిన మెలుకుల గురించి వివరించారు. వరి వేసుకున్న ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు ఆ రైతుల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రంలో అమ్మగలరని అన్నారు ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నటువంటి రైతు విశిష్ట నెంబర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ కొరకు ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పొలం బుక్కు ఆధార్ కార్డుకు లింక్ అయినా ఫోన్ తీసుకొని తమ పరిధిలోని రైతు సేవ కేంద్రం నందు గల వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చు వ్యవసాయ పథకాలు వర్తించనని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి రైతు సరైన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని ఈ నెల చివరి రోజు వరకు మాత్రమే ఈ ప్రక్రియ ఉంటుందని తెలియచేయడం జరిగింది. అందరూ తప్పనిసరిగా చేయించుకుని విశిష్ట నెంబర్ను లేదా యూనిక్యూ నెంబర్ను పొందగలరని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రైతులు,వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

విధిగా వ్యాక్సిన్లు వేయండి

వైకల్యాల బారిన పడకుండా రక్షించండి

విశాలాంధ్ర- కావలి రూరల్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వాక్సినేషన్ అధికారి అయినటువంటి డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి కావలి డివిజన్ విసిట్ లో భాగంగా మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ కావలి ఆఫీస్ ప్రాంగణంలో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఏ ఉమామహేశ్వరి మాట్లాడుతూ రొటీన్ వ్యాక్సిన్ హౌస్ టు హౌస్ సర్వే చేసి గర్భవతులు అయినటువంటి మహిళలకు మరియు పుట్టిన బిడ్డలకు గుర్తించి తగు సమయంలో వేయవలసినటువంటి వ్యాక్సిన్లు తప్పనిసరిగా వారికి వేయవలసిందిగా ఏఎన్ఎంలు మరియు ఆశలనుచెప్పడం జరిగినది సరైన టైంలో వ్యాక్సిన్లు వేసుకోవడం వలన అనేక వైకల్యాలు నుండి బైటపడుతారు అని తెలిపారు. .ఈ కార్యక్రమంలో కావలి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పి..బ్రజిత, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు :- (1) ఎం/ఎస్. దిల్షాద్ లెమన్ కంపెనీ (రుణగ్రహీత), (2) శ్రీ పటాన్ ఖాదర్ బాషా తండ్రి పటాన్ కాలేషా (సహ-రుణగ్రహీత) (3) శ్రీమతి పటాన్ ఫాతిమాబీ భర్త పటాన్ ఖాదర్ బాషా (సహ-రుణగ్రహీత) లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి రుణఖాతా **No. FEDNELSTL0496071**నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: **21.08.2024** నాటికి రూ. **19,75,422/- (పంతొమ్మిది లక్షల డెబ్బైఐదు వేల నాలుగు వందల ఇరవైరెండు రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **22.08.2024** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **10.02.2025** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **21.08.2024** నాటికి రూ. **19,75,422/- (పంతొమ్మిది లక్షల డెబ్బైఐదు వేల నాలుగు వందల ఇరవైరెండు రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.
హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-1
తనఖా పెట్టిన ఆస్తి వివరాలు

ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పొదలకూరు మండలం, పొదలకూరు గ్రామపంచాయతీ, పొదలకూరు గ్రామం, సర్వే నెం.381/సి1, మొత్తం విస్తీర్ణం: 2-59 సెంట్లు, బ్లాక్ నెం.6, రాపూర్ రోడ్డు, డి.నం.6/52, ఐఎన్‌ఐటి, తూర్పు వైపు 20 అంకణములు లేదా 160 చదరపు గజాలు లేదా 133.780 చదరపు మీటర్ల విస్తీర్ణపు ఖాళీ స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. మరియు సరిహద్దులు: తూర్పు: షేక్ చంద్ బాషా స్థలం, పడమర: షేక్ రహిమాన్ స్థలం, ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: మద్దెన వెంకయ్య స్థలం.
ఈ సరిహద్దులలో అన్ని అనుభవ హక్కులతో సహా అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు 20 అంకణాలు లేదా 160 చదరపు గజాలు లేదా 133.780 చదరపు మీటర్ల ఖాళీ స్థలం.

ప్రదేశము : నెల్లూరు
తేదీ : 10-02-2025

సం/- (అధీకృత అధికారి)
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

మద్యం మార్జిన్ పెంపులో మరో అవినీతి: మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు క్యాంప్ ఆఫీస్‌లో వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ లిక్కర్ సిండికేట్‌తో చంద్రబాబు లాలూచీ ఆయన జేబులోకి ఏకంగా 1000 కోట్లు మందు బాబులకు చంద్రబాబు మార్క్ దగామద్యం ధరల బాదుడు షురూ చేసిన ప్రభుత్వం10 నుంచి 20 శాతం పెంచేలా కేబినెట్ నిర్ణయంఒక్కో బాటిల్‌పై రూ.10 నుంచి రూ.50 వరకు బాదుడు ఏఆర్టీ సవరణ చేసి మార్జిన్ 14 శాతానికి పెంచడం ద్వారా ఏకంగా 1000 కోట్లు తన నివాసానికి వెళ్లేలా సీఎం చంద్రబాబు రూట్ మ్యాప్ వేసుకున్నారని నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మార్జిన్ పెంపు ద్వారా ప్రభుత్వ ఆదాయానికి రూ.3 వేల కోట్లు గండి కొట్టిన చంద్రబాబు, ఆ డబ్బంతా ఎల్లో సిండికేట్ జేబుల్లోకే వెళ్లేలా ప్లాన్ చేశారని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన సంపద సృష్టి ఇదేనన్న కాకాణి, మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకుంటూ పొలిటికల్ గవర్నెన్స్‌కి తెర తీశాడని ఆక్షేపించారు. ప్రజలు ఏమైపోయినా పర్లేదు, తన జేబులు నిండితే చాలన్నట్లు చంద్రబాబు పాలన సాగుతోందని మీడియాతో కాకాణి అన్నారు. మద్యం రేట్లు తగ్గించకపోగా పెంపు:కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా అందుకు భిన్నంగా చంద్రబాబు దోపిడీ విధానానికి తెర తీశారు. 9 నెలలుగా బాబు పాలనలో అడుగడుగునా వైఫల్యాలు, అవినీతి, అసమర్థత కనిపిస్తూనే ఉంది. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం ఇస్తామని చెప్పిన చంద్రబాబు, లిక్కర్ రేట్లు పెంచి మద్యం మీద కూడా బాదుడు మొదలుపెట్టాడు. జగన్ పాలనలో ఉన్న బ్రాండ్లకే రేట్లు పెంచి చంద్రబాబు నిస్సిగ్గుగా దోచుకుంటున్నాడు. బాటిల్ మీద రూ.10 నుంచి రూ.50 వరకు పెంచేసి దోపిడీకి తలుపులు తెరిచాడు. మందుబాబుల జేబులు కొట్టి చంద్రబాబు ఉండవల్లి నివాసానికి నోట్ల కట్టలు పారిస్తున్నాడు. మద్యం దుకాణ నిర్వాహకులకు నష్టం వస్తుందనే సాకుచూపించి రేట్లు పెంచుతవదానికి అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్సును సవరించి 14 శాతానికి కమిషన్ పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చాడు. దానికి కేబినెట్‌లో ఆమోదం లభించింది. ఆ విధంగా అన్ని బ్రాండ్ల మీద 10 నుంచి 20 శాతం పెంచేశాడు. విక్రయించే ప్రతి సీసా మీద రూ.5 ఇవ్వాలని లిక్కర్ సిండికేట్‌తో చంద్రబాబు ఒప్పందం కుదుర్చుకున్నట్లు టీడీపీ నాయకుల ద్వారా తెలిసింది. రూ.99 కి అమ్మే చీప్ లిక్కర్‌లిమిటెడ్ స్టాక్ ఉంచి, ధరలు పెంచిన మద్యం మాత్రం విచ్చలవిడిగా అమ్ముతున్నారని మందుబాబులే చెబుతూ చంద్రబాబుని బండ బూతులు తిడుతున్నారు. మార్జిన్ 14 శాతానికి పెంచినందు వల్ల వచ్చిన దాదాపు రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి నష్టం వస్తుందని ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ చెబుతోంది. లిక్కర్ సిండికేట్ల జేబుల్లోకి వెళ్లే ఆ రూ.3 వేల కోట్లలో మూడో వంతు (రూ.1000 కోట్లు) చంద్రబాబుకి ఇచ్చేలా ఒప్పందం జరిగినట్లు టీడీపీ నాయకులే బాహాటంగా చెబుతున్నారు.తమకు వాటాలు దక్కకపోవడంతో బీజేపీ, జనసేన నాయకులు చంద్రబాబు తీరు మీద తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్నారు.

దాతృత్వం చాటుకున్న వైస్ ఎంపీపీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు శివుని నరసింహారెడ్డి పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలలో రానున్న వేసవిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉక్కపోతతో ఇబ్బందుల పడకుండా ఉండేందుకు గాను కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సూచనల మేరకు షుమారు 20,000 రూపాయల విలువ గల10 ఫ్యాన్లు అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలియజేసినారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది నరసింహ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కవరగిరి శ్రీలత పడుగుపాడు మాజీ పిఏసిఎస్ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి , పారిశ్రామికవేత్త సి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి: ఏఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: రైతులు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ అన్నారు. మంగళవారం వలేటివారిపాలెం మండలంలోని పోలినేని చెరువు పరిధిలోని గరుకుపాలెం మరియు చుండి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవలసినదిగా తెలిపారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపైన సూక్ష్మ పోషకాలు, వ్యవసాయాంత్రీకరణ, పంట రుణాలు వంటి పథకాలకు వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్ రవీంద్ర మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో పిఎంఎస్ఎంఏ కార్యక్రమం

విశాలాంధ్ర- రాపూరు: వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం పిఎంఎస్ ఎంఎ (ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్) కార్యక్రమం వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రాపూర్ నందు నిర్వహించడం జరిగింది. వేపినాపి పిహెచ్‌సిలో 22 మంది గర్భవతులకు అన్ని రకాల వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగింది. పౌష్టికాహారం మీద ఆరోగ్య విద్య అందించడం జరిగింది. అలాగే కో లొకేటెడ్ పిహెచ్‌సి రాపూరుకి సంబంధించి 40 మందికి సిహెచ్‌సి రాపూరు నందు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. మందులు అందించి ఆరోగ్య విద్య అందించడం జరిగిందని వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల రాజకుమారి తెలియజేసారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

విశాలాంధ్ర-జలదంకి: సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని దీని కొరకు పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాల కొండారెడ్డి పేర్కొన్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల, బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉందనీ, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరారు. సమాజంలో బాల బాలికలను హోటల్లో గాని ఫ్యాక్టరీలో గాని షాపుల్లో గాని పనిచేయించు కోవడం నేరమన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. దీని కొరకు మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-విడవలూరు: విడవలూరు రోడ్డు మార్జిన్ బాధితులను న్యాయం చేయాలని మంగళవారం పశువుల ఆసుపత్రి సెంటర్లో బాధితులు ధర్నా చేశారు. దీంతో వాహన రాకపోకలో అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గ్రామంలో గత 80 సంవత్సరం నుండి ఇక్కడ నివాసం ఉంటున్నామని ఎవరో ఒక వ్యక్తి ఆకాశరామన్న పేరుతో లోకాయుక్తలో పిటిషన్ వేశారని దీనివలన 20040 కుటుంబాలు వీధిన పడుతున్నామన్నారు తమ స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు పంచాయితీ పన్నుల బిల్లులో కరెంట్ బిల్లులో ఉన్నాయని అలాంటప్పుడు ఎలా తొలగిస్తారన్నారు. ఈ ఒక్క ఆధారాన్ని తీసి తమ పొట్టలు కొట్టవద్దని వారు ఆక్రమణంలో తొలగింపుకు ఆపాలని లేదా నెలఖరు వరకు గడువు ఇవ్వాలని బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో సప్పిడి రవి, ధనలక్ష్మి ,మాధవి, మనోజ్, అమ్ము, మురళి, సీనయ్య ,రమణయ్య తదితరులు పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర -కావలి: నెల్లూరు జిల్లా..కావలి పట్టణం ముసునూరు ఆటోనగర్ వద్ద హనుమత్ క్షేత్రం శ్రీ లక్ష్మీపద్మావతి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి షోడశ వార్షిక మాఘమాస బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి దంపతులు..ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు,అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పల్లకి సేవ, మరియు స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు...ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్వామివారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని తెలిపారు..

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: 10వతరగతి విద్యార్థిని ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు విద్యార్థులు విద్యాశాఖ అధికారి ఈరోజు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మమేకమై పరీక్షలలో పాటించవలసిన నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ నూర్జహాన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యాపకులు ఆటల పోటీలలో పాల్గొనాలి

విశాలాంధ్ర - కావలి: ఫిబ్రవరి 6వ తారీఖున విక్రమ సింహపురి పరిధిలోని డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలల అధ్యాపక బృందానికి విశ్వవిద్యాలయం వారు నెల్లూరులో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జవహర్ భారతి అధ్యాపకులు పాల్గొని విజయం సాధించారు. ఈ అధ్యాపకులను ఉద్దేశించి విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ కుమార్ రెడ్డి అభినందిస్తూ యాంత్రిక జీవితం నుంచి కొంత మార్పు, ఊరట, ఉత్సాహం రావాలంటే ఆటలలో పాల్గొనాలని తెలియజేశారు. అలా చేసినందు వల్ల జీవితంలో వారు చేసే పని పట్ల ఉత్సాహం, సృజనాత్మకత పెరుగుతాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ వి సుధాకర్ రెడ్డి, అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్ మాల్యాద్రి ఈ సందర్భంగా గెలుపొందిన అధ్యాపకులను అభినందించారు. ఆటల్లో గెలుపొందిన అధ్యాపకులు టెన్నిస్ సింగిల్స్ విన్నర్. డాక్టర్ ప్రసాద్ రెడ్డి టెన్నిస్ డబుల్స్ ప్రసాద్ రెడ్డి మరియు రమణారెడ్డి (జువాలజీ లెక్చరర్), టేబుల్ టెన్నిస్ సింగిల్స్. రన్నర్స్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి పిడి. టేబుల్ టెన్నిస్ డబుల్స్ రన్నర్స్ ప్రసాద్ రెడ్డి పిడి మరియు ఎస్.కె. అయాబ్ అహ్మద్. (కామర్స్ లెక్చరర్) మహిళల త్రోబాల్ పోటీలలో అశ్విని మ్యాథమెటిక్స్ లెక్చరర్ మరియు ప్రత్యూష జువాలజీ లెక్చరర్ గెలుపొందారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పెషల్ ఆఫీసర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా కందుకూరు నియోజకవర్గం పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ఏర్పాట్లను కందుకూరు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ యం.సూర్య తేజ స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభిరాం, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు సబ్ కలెక్టర్, కలిసి డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో పలు కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా శానిటేషన్ పనులు, సివిల్ వర్క్స్, జంగల్ క్లియరెన్స్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా స్థానిక టిడ్కో గృహ సముదా యాల ప్రాంగణాలలో మౌలిక వసతులను కల్పించి లబ్ధిదారులకు గృహాలను అందజేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ పూజిత, కమిషనర్ అనూష లు పాల్గొన్నారు.

ఆర్టీసి డిపోని సందర్శించిన ఈడి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని ఏపి ఎస్ ఆర్టీసి డిపోని ఆర్టీసి ఈడి నాగేంద్ర ప్రసాద్ మంగళ వారం సందర్శించారు. డిపోలో డ్రైవర్లుకు ఆయిల్ పొదుపు చేసినందుకు, కండక్టర్లకు, రివార్డులు అందజేసినారు. డిపోలో మెకానిక్‌లకు, ఉద్యోగ సిబ్బందికి పలుసూచనలు తెలియజేసారు. మీడియాతో మాట్లాడుతు రూట్‌లలో తిరిగే సర్వీసులు గురించి అడగడం జరిగింది. ప్రయాణికు ల సౌకార్యర్థం నెల్లూరు రూట్‌లో రాపూరు డిపో నుండి నెల్లూ రు కి తక్కువసర్వీసులున్నాయని, చెన్నై , శ్రీశైలం,కు సర్వీసులు గురించి ఈడి నాగేంద్రప్రసాద్‌కు మీడియా ప్రతి నిధులు తెలియజేయడంతో డిఎం అనిల్ కుమార్ కు నోట్ చెసుకోవా లని,పరిశీలించి చర్యలు తీసుకోం టామని తెలియజేసారు.

మాతృ,శిశు మరణాలు నివారించాలి: డిప్యూటీ డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర -కావలి: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము క్రింద డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, పి. హెచ్.సిల ఆధ్వర్యంలో కావలి రాజీవ్ నగర్ పిహెచ్‌సిలో మంగళవారం వైద్య శిబిరం జరిగింది. ఈసందర్భంగా డిప్యూటీ డియంహెచ్ఓ డాక్టర్ బిజిత మాట్లాడుతూ మాతృమరణాలు, శిశు మరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశం అని, గర్భవతులు వైద్యుల సలహాలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలని,ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని కోరారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా వుండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ మేఘనాథ్ చౌదరి, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ,డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి,పి. హెచ్.సి. కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఎ.యన్.యం లు , ఆశావర్కర్లు , గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పోలిక్ సిరపులు పంపిణీ చేశారు.

మీనోత్సవంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: మీనోత్సవం కార్యక్రమం మంగళవారం స్థానిక స్వర్ణాల చెరువులో చేప పిల్లలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వదిలారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ఆధ్వర్యంలో ఈ మీనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు మూడు లక్షల చేప పిల్లలను స్వర్ణాల చెరువులో వదిలారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన వారం రోజుల క్రితం సుమారు అయిదు లక్షల చేప పిల్లలను వదిలానని, నేడు మూడు లక్షలు వదలగా మొత్తం ఎనిమిది లక్షల పిల్లలను వదిలేయమని తెలిపారు. మత్స్య సంపద చెరువుల్లో పుష్కలంగా లభించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. ఈ చేపల వేట ద్వారా మత్స్యకారుల జీవనం సాగిస్తారని అన్నారు. చేపల వేట ద్వారా మత్స్యకారులకు కుటుంబ జీవనం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయ లక్ష్మీ, డివిజన్ ఇంఛార్జి పాలూరు నాగేశ్వర రావు, టీడీపీ నాయకులు బాబ్జి, ఉచ్చూరు సురేష్, ఈశ్వర్, కొండిశెట్టి సతీష్, తంజావూరు వేణు,సంబాయపాలెం బాలాజీ రెడ్డి, వీరాచారి, కమలాకర్, రామకృష్ణ, కందుకూరు వెంకటేశ్వర్లు, అద్దంకి కృష్ణ, శ్రీనివాసులు, శేఖర్, రాపూరు విజయ లక్ష్మీ, స్వప్న, గౌసియా, గఫ్ఫూర్, మస్తానయ్య, సుధాకర్, శివ, మధు యాదవ్, ఫిరోజ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్లో ప్రధానమంత్రి

మత్స్య సంపద యోజన అమలు స్థితిపై పార్లమెంటులో వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం అమలు వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు పలు అంశాలపై ఆరా తీశారు. అంచనా పెట్టుబడి, చేపల ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ సదుపాయాలు, మార్కెటింగ్ బలోపేతం చేయడం, మత్స్యకారుల సంక్షేమం వంటివాటిల్లో సమస్యలను అధిగమించడం, పథకం వ్యవధిపై వివరాలు కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనను2020-21 నుంచి 2024-25 వరకు ఐదు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేస్తోందన్నారు. 2020-21 నుంచి ఇప్పటివరకు అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు రూ.20,990 కోట్ల విలువైన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.8924 కోట్లన్నారు. ఇక పి ఎం ఎం ఎస్ వై కింద రూ.559.10 కోట్ల కేంద్ర వాటాతో మొత్తం రూ.2398.72 కోట్ల విలువైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయని వివరించారు.ఇక పథకం అమలులో పలు కీలక ప్రాజెక్టులు చేపట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు. 58 ఫిషింగ్ హార్బర్లు/ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 634 ఐస్ ప్లాంట్లు/శీతల గిడ్డంగులు, 2 స్మార్ట్ హోల్‌సేల్ మార్కెట్లు, 202 రిటైల్ ఫిష్ మార్కెట్లు, 6694 ఫిష్ కియోస్కులు, 27189 యూనిట్లు చేపల రవాణా సౌకర్యాలు, 128 వాల్యూ యాడ్ ఎంటర్‌ప్రైజెల కోసం ఎంటర్‌ప్రైజెలు, ఇ-మార్కెటింగ్ సదుపాయం వంటివి కల్పించామన్నారు. వీటితో పాటు సుమారు 12,000 రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్, 4,205 బయోఫ్లోక్ యూనిట్లు, 55,118 రిజర్వాయర్ కేజ్‌లు, 5,711 రేస్‌వేలు సమకూర్చినట్లు పేర్కొన్నారు.

ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

ఇంటూరి నాగేశ్వరరావుకి అందజేసిన గుండ్రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణానికి చెందిన గుండ్రెడ్డి రామకృష్ణ కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కొరకు తనవంతుగా 1 లక్ష రూపాయల విరాళాన్ని కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లింటూరి నాగేశ్వరరావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధికి తన వంతుగా 1లక్ష రూపాయలను సహాయం అందించిన రామకృష్ణను అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపర్ నెండెంట్ శకుంతల దేవి, డాక్టర్ ఇంద్రాణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, హాస్పిటల్ కమిటీ మెంబర్ శిగా తిరుపాలు ఓరుగంటి రామ్మూర్తి, కళ్యాణ్ పాల్గొన్నారు..

భవిష్యత్తు ప్రకృతి వ్యవసాయానిదే

విశాలాంధ్ర-ముత్తుకూరు: భవిష్యత్తులో భవిష్యత్తులో సమాజం ప్రకృతి వ్యవసాయం మీదే ఆధార పడాల్సి వస్తుందని ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు జిల్లా డీపీఎం. మాలకొండయ్య, ఏడిపిఎం. మునిరత్నం లు తెలిపారు. మంగళవారం మండలంలోని పెడతా పోలూరు, జంగాల కండ్రికలోని ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం వనరుల కేంద్రంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటీఎం. మోడల్ విధానంలో వివిధ రకాల మొక్కలను, కాయ కూరల మొక్కలను, ఆకుకూరల మొక్కలను వేసే విధానాన్ని ఆయన రైతులకు తెలియజేశారు. ఏటీఎం విధానంలో 20 సెంట్లు భూమిలో మోడల్ కొరకు వివిధ రకాల కాయకూరలను ఆయన వేయడం జరిగింది. దీనిని ఎలా సాగు చేసుకోవాలా అన్న విషయాలను రైతులకు కూడా వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంటి. దశయ్య, ఎల్ టు. శ్రీవాణి, ఎల్ త్రీ. దొరసానమ్మ, ఎల్ త్రీ. శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.

కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల

వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలలయాన్యువల్ డే వేడుకలు కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్ వి కృష్ణారెడ్డి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్ వికృష్ణారెడ్డి మాట్లాడుతూ.తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించారు. రాబోయే రోజుల్లోడిగ్రీ ఇంటర్మీడియట్.. పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికిగోల్డ్ మెడల్ అందిస్తామని తెలియజేశారు. ఆదిశగా విద్యార్థులుఅంకితభావంతో చదివి.. పరీక్షల్లో మంచి మార్కులు సాధించే దిశగా కష్టపడాలన్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..26 ఏళ్ల కిందటతన గురువు కృష్ణారెడ్డితో కలిసికృష్ణ చైతన్య విద్యా సంస్థలను ఏర్పాటు చేశామని తెలిపారు.140 మంది విద్యార్థులతోకృష్ణ చైతన్య కళాశాలను ఏర్పాటు చేశామనినేడు కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో సుమారు17 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రస్థాయిలోనూ సంస్థ ఖ్యాతిని ఇనుమడింప చేయడం తనకి ఎంతో ఆనందాన్ని ఇచ్చే విషయం అన్నారు.విద్యార్థులు బాగాచదువుకొనివారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష సాధన దిశగా అడుగులు వేసి విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవా లన్నారు.అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డిని, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని,డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డిని కళాశాలఅధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు చేసిన డాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజ నేయులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాయసం రమేష్,ఏఐహరి , చిరంజీవి సుధారాణి అన్ని క్యాంపస్ల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.